## 123వ అధ్యాయం

## ١٢٣ ـ بَابُ جَوَازِ لُبْسِ الْحَرِيرِ لِمَنْ بِهِ حِكَّةٌ

## గజ్జి, దురద ఉన్నవారు పట్టు బట్టలు ధరించవచ్చు

٨١٠ ـ عن أنسٍ رضيَ اللهُ عنه قال: رَخَّصَ رسُولُ اللهِ ﷺ، للـزُّبَيْـرِ وَعَبْدِ الرَّحْمٰنِ بنِ عَوْفٍ رضيَ الله عنهما في لُبْسِ الحَرِيرِ لِحِكَّةٍ بِهِمَا. متفقٌ عليه.

810. హజ్రత్ అనస్ (రజి) కథనం : హజ్రత్ జుబైర్ (రజి) మరియు హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ (రజి)లకు గజ్జి ఉండటం వల్ల దైవప్రవక్త (సల్లం) వారిరువురికీ పట్టు బట్టలు ధరించటానికి అనుమతినిచ్చారు. *(బుఖారీ - ముస్లిం)*

*(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలలోని వస్త్రధారణ ప్రకరణం)*

### ముఖ్యాంశాలు

అత్యవసర పరిస్థితుల్లో పట్టువస్త్రాలు ధరించేందుకు పురుషులకు కూడా అనుమతి ఉందని పై హదీసు ద్వారా బోధపడుతోంది. ఉదా : గజ్జి ఉన్నప్పుడు. అలాగే మరే రోగానికయినా అవసరమని భావిస్తే పట్టువస్త్రాలు ధరించవచ్చు. అదేవిధంగా విపరీతమైన ఎండకు, చలికి తట్టుకోవటానికి తమ దగ్గర పట్టువస్త్రాలు తప్ప మరేమీ లేనప్పుడు కూడా వాటిని ఉపయోగించుకోవచ్చు.